

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## నూతన సంవత్సర శుభాకాంక్షలు
### మాజీ మంత్రి వర్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి



**కందుకూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, మానుగుంట అభిమానులకు మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో ప్రజలు మరింత సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. 2025లో ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని మహీధర్‌రెడ్డి ఆకాంక్షించారు.

## కొత్త సంవత్సరం.. సరికొత్త వెలుగులు నింపాలి
### ఎంపీ వేమిరెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త** నూతన సంవత్సరం 2025... ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త వెలుగులు నింపాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం న్యూ ఇయర్ సందర్భంగా జిల్లా వాసులకు ఆయన 2025 ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గతేడాది చేదు జ్ఞాపకాలు తొలగిపోయి 2025 సంవత్సరం.. కొత్త ఆనందాన్ని, కొత్త విజయాలను అందించాలని కోరారు. ఏడాదిలో భగవంతుడు నిండు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. గడిచిపోయిన రోజు గురించి చింతించకుండా.. కొత్త అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని ఆయన చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ప్రజలకు మరింత మంచిని చేకూరుస్తుందన్నారు. బంగారు భవిష్యత్తును కాంక్షిస్తూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని వివరించారు. కొత్త ఆకాంక్షలతో కూడిన జీవితం మరింత ఆకర్షణీయంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో జనవరి 1న సంతాప దినం అయిన కారణంగా ఎలాంటి వేడుకలు నిర్వహించడం లేదు. కావున ప్రతి ఒక్కరూ గమనించి సహకరించగలరు.

## హంస క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని చింతారెడ్డిపాలెంలో ఉన్న నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఉన్న మంత్రి నారాయణ నివసాంలో మంగళవారం రాష్ట్ర పట్టణాభివృద్ధి పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖలో ఉన్న సమస్యలను ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకరరావు మంత్రికి వివరించారు. ఉద్యోగుల సమస్యలను సకాలంలో పరిష్కరించడంతో పాటు ఉద్యోగులకు అండగా ఈ ప్రభుత్వం ఉంటుందని మినిస్టర్ నారాయణ వారికి తెలియజేశాడు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు, వైద్య సిబ్బంది నారాయణను సత్కరించారు. సుధాకరరావు మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య శాఖలో గుర్తింపు పొందిన ఏకైక సంఘం ఏపీ హంస(ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) అని, వైద్య ఉద్యోగుల సమస్యలను ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉన్నతాధికారులతో సానుకూలంగా చర్చించి సమస్యల పరిష్కరిస్తూ ఉద్యోగులకు అండగా నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ హంస గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై.వెంకటేశ్వర్లు, గౌరవ మహిళా అధ్యక్షురాలు ఆర్.ఇందిరా, గౌరవ సలహాదారులు ఈ పరిమళ, జిల్లా నాయకులు మజహర్ల, జలీల్ అహ్మద్, నాగరాజుమ్మ, రాజయ్య, నాగరాజు, హరి ప్రసాద్, ఉషారాణి, ఉమామహేశ్వర్, నెల్లూరు రూరల్ అధ్యక్షులు జి.సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గౌస్ భాషా, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాయి కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్స్ అసోసియేషన్ నాయకులు హరి ప్రసాద్, అనురాధ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
### చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళీ



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ప్రజలకు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.2025 అందరికి మంచి జరగాలని ఆమె కాంక్షించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ అన్ని విధాలా అభివృద్ధి చెందాలని ఆమె కాంక్షించారు. కూటమి నాయకులకు,కార్యకర్తలకు ఆమె ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మున్సిఫల్ సిబ్బందికి, కార్మికులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు చెప్పారు.

## నూతన సంవత్సర సంబరాలకు అధికార యంత్రాంగం దూరం



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త** భారతదేశ మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ మరణానికి సంతాపంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 డిసెంబర్ 26 నుండి 2025 జనవరి 1 వరకు ఏడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించినందున, వివిధ శాఖల జిల్లా అధికారులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ఖచ్చితంగా, ఎలాంటి ఆటంకం లేకుండా పాటించాలని జిల్లా కలెక్టరేట్ అధికార వర్గాలు పేర్కొన్నారు. అలాగే ఒకటో తేదిన నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు గాని, కలెక్టర్ వారి వద్దకు గానీ అధికారులు, ఇతరులు ఎటువంటి బొకేలు, కేకులతో రావద్దని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ఆగని చికెన్ వేస్ట్ దందా
### ప్రత్యేక దృష్టి సారించిన కోవూరు పోలీసులు





**కోవూరు, డిసెంబరు 31 ప్రభాతవార్త** : పర్యావరణ పరిరక్ష ణకు విఘాతం కలిగించి పరిసరా లను దుర్వాసన వెదజల్లుతున్న చికెన్ వేస్ట్ అక్రమ రవాణా చాటుమాటుగా కొనసాగుతూనే ఉంది. అయితే కోవూరు పోలీసులు మాత్రం ఈ చికెన్ వేస్ట్ అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. గత నెలలో చెన్నై నుంచి కోవూరుకు అక్రమంగా రవాణా అవుతున్న రెండు వాహనాలను సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారు జామున కర్నాటక నుంచి చెర్లోపాలెంకు వస్తున్న చికెన్ వేస్ట్ వాహనాన్ని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై రంగనాథ్‌గౌడ్ పర్యవేక్షణలో ఆ వాహనాన్ని సీజ్ చేసి కోవూరు పోలీస్‌స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న కోవూరు ఎఫ్‌డీవో శ్రీనివాసులు కోవూరు పోలీస్ స్టేషన్ కు చేరుకుని చికెన్ వేస్ట్ తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయించారు. అనంతరం ఈ చికెన్ వేస్ట్‌ను పెన్నానది ప్రాంతంలో గొయ్యి తీసి అందులో పూడ్చేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ చికెన్ వేస్ట్‌పై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, కోవూరు మండలంలో ఎక్కడా కూడా చికెన్ వేస్ట్ రవాణా కాకుండా చర్యలు చేపట్టామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని చేపలు సాగు చేసే రైతులు చికెన్ వేస్ట్‌ను వాడకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఇళ్లను తొలగించేది లేదు : మంత్రి పొంగూరు నారాయణ

**ఆర్థిక వ్యవస్థను సరిచేస్తున్న చంద్రబాబు**
**ప్రతి జిల్లాకి పరిశ్రమలు**
**64 లక్షల మందికి పింఛన్లు**



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్టులపై ఉన్న పేదల ఇళ్లను ఎటువంటి పరిస్థితులో తొలగించబోమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. మంగళవారం నగరంలోని 16వ డివిజన్లోని గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నుడా చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నగర పాలక సంస్థ కమీషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం ను ప్రజలకు అందిస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం 64 లక్షల మందికి పెన్షన్లను అందజేయుటకు సంవత్సరానికి 32 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు వివిధ రకాల పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రతిజిల్లాకు పరిశ్రమలను తీసుకువస్తామన్నారు. పరిశ్రమలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆయా ప్రాంతాల యువతీ, యువకులకు ఉద్యోగాలు వచ్చి వారి ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా రాష్ట్రం ఆర్థికంగా కుదుటపడుతుందన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నెల్లూరు నగర పరిధిలో 46,383 మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. గతానికి ఇప్పటికి గణనీయంగా వచ్చిన మార్పును ప్రజలందరూ చూస్తున్నారన్నారు. నగరంలో పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రైనేజీ మంచినీటి వసతి సౌకర్యాలను తొందర్లోనే పూర్తి చేస్తామన్నారు. నగరంలోని సర్వేపల్లి కాలువ, జాఫర్ కాలువ గట్టులపై ఉన్న పేదల ఇళ్లను ఎటువంటి పరిస్థితుల్లో తొలగించమని, పేద ఇంటి నుండి ఈ స్థాయికి వచ్చిన తనకు వారి సాధక బాధలు పూర్తిగా తెలుసునన్నారు. కొందరు చేస్తున్న ఇటువంటి అసత్య ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని ప్రజలను కోరారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, జనసేన పార్టీ నాయకులు గునుకుల విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పని చేస్తేనే పదవులకు సార్ధకత ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





**ఇందుకూరుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త** ప్రజల కోసం పనిచేస్తే పదవులకు సార్ధకత అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండలంలోని పున్నూరు గ్రామంలో పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వృధాప్య పింఛన్ కార్యక్రమం పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి వృద్దులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని పున్నూరు గ్రామంలో స్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత ఐదేళ్లలో గ్రామీణ రోడ్లపై తట్టెడు మట్టి వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు రోడ్లు, సురక్షిత తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాసిరకం బియ్యం వినియోగిస్తున్నారన్న వస్తున్న ఫిర్యాదులపై విద్యాశాఖాధికారులను వివరణ కోరారు. సాగు నీటి రంగానికి సంబంధించి రైతులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అధికారులను కోరారు. అనంతరం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోకులం షెడ్డును కొత్తూరు పాములవారుపాలెంలో ఆమె ప్రారంభించారు. తదనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని ఆమె ప్రసంగించారు. యువ నాయకుడు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, రావెళ్ల వీరంద్రచౌదరి, కైలాసం ఆదిశేషారెడ్డి, మునగాల రంగారావు, కూకటి వెంకటేశ్వరరెడ్డి,విజయ కు మార్, బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్ పంపిణీ దేశం లోనే ఒక చరిత్ర : ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**పెన్షన్ల కోసం 30 కోట్లు పంపిణీ**
**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**






**వెంకటాచలం,డిసెంబర్ 31,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమం దేశం లోనే ఒక చరిత్ర సృష్టించిందని,ఫించన్ల కోసం ఎడాదికి 30 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని సర్వేపల్లి పల్లి శాసన సభ్యులు సొమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకటాచలం ఇందిరమ్మ కాలనీలో,ఇస్లాంపేట ఫించన్ పంపిణీ కార్యక్రమంలో సొమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంగా ఒక్క రోజు ముందు లబ్దిదారులకు పెన్షన్ అందజేయడం జరిగిందన్నారు. వృద్దులు, వితంతువులు 4,000/-, దివ్యాంగులకు 6,000/-, డయాల్సిస్ లబ్దిదారులకు -15,000/- ఫించన్ పంపిణీ చేయడం దేశం లో ఒక చరిత్ర అన్నారు.దేశం లో మొదటి సారిగా పించన్ వ్యవస్థకు రూపుకల్పం చేసింది ఎన్టీఆర్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. పెన్సన్ ని 200 నుంచి 4,000/- పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా 1వ తేది ఉదయం 6 గంట్ల కల్లా ప్రతి గడపకి వెల్లి పించన్ అందజేస్తున్నాం అన్నారు.టెక్నికల్ సాంకేతిక కారణాల వల్ల చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి పూర్తి స్థాయిలో అర్హులైన ప్రతి లబ్దిదారునికి పెన్షన్ అందజేస్తాం అన్నారు.అనంతరం కన్నూరు చెరువు లో చాప పిల్లలను వదిలారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కల్పన,డిప్యూటి తాసిల్దార్ విజయ్ సొసైటీ చైర్మన్ రాధా కృష్ణమనాయుడు,సంది రమేష్,బత్తల రఘురామయ్య, వంశీ, ధనుంజయ, మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుకు జగన్‌రెడ్డి విధానాలే కారణం

**వైసిపి నాయకులు కరెంటుచార్జీలమీద ధర్నాలు చేపట్టడం హాస్యాస్పదం**
**కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి**



**కావలి, డిసెంబర్31 ప్రభాతవార్త** వైసిపి నాయకులు కరెంటుచార్జీలమీద ధర్నాలు చేపట్టడం ఎంతో హాస్యాస్పదంగా ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. కావలి ముసునూరులోని ఎమ్మెల్యే టిడిపి కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. 17మంది లబ్దిదారులకు సంబంధించిన 12,67,783రూపాయల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యాక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించి వనరులను సద్వినియోగం చేసుకోలేక అవినీతి, కక్షసాధింపు విధానాలతోపాలన చేపట్టిన జగన్‌రెడ్డి విద్యుత్ చార్జీల పెంపుకు కారణమయ్యాడని విమర్శిచారు. గత ఐదేళ్ల వైసిపిపాలనలో పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజలపై 32వేల కోట్లరూపాయల భారం మోపారన్నారు. చట్టవిరుద్ధంగా పిపిఏలను రద్దుచేయడంవల్ల ఏడువేల మెగావాట్లు తక్కువరేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగిందన్నారు. విద్యుత్ సంస్థలపై 49వేల కోట్లకుపైగా అప్పుచేసినా ఒక కొత్తవిద్యుత్ ప్లాంట్‌ను నిర్మించలేకపోవడం అత్యంత దారుణమన్నారు. నిర్మాణం పూర్తయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, వీటీపియస్‌లను సకాలంలో ప్రారంభించలేదన్నారు. దీనిని కారణంగాచూపి విద్యుత్ కొరతను కావాలని సృష్టించి కమీషన్లకోసం బహిరంగమార్కెట్‌లో అధికరేట్లకు విద్యుత్‌ను కొనుగోలుచేయడంవల్ల 2700ల కోట్లురూపాయల నష్టం వచ్చిందన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు, స్మార్ట్‌మీటర్లలాంటి విద్యుత్ పరికరాలను కమీషన్లకోసం అధికరేట్లకు కొనుగోలు చేయడంవల్ల వేలాదికోట్లనష్టం వాటిల్లిందన్నారు. ఇలా జగనే విద్యుత్‌చార్జీలు పెంచి ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమేనని దుయ్యబట్టారు. నేడు రాష్ట్రంలో 20వేల మెగావాట్ల విద్యుత్ సామర్ధ్యంగల విద్యుత్‌ప్లాంట్‌లు చంద్రబాబుపాలనలోనే నిర్మించినవేనన్నారు. అందువలనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, కొన్ని బీసీ కులవృత్తిదారులకు 200ల యూనిట్లవరకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు. ఆక్వారైతులకు 1.50పైసలకే యూనిట్ విద్యుత్‌ను ఇవ్వగలుగుతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిప్రదాత చంద్రబాబు సహకారంతో అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా కావలి నియోజకవర్గం ముందుకు పోతుందన్నారు. రామాయపట్నం పోర్టు పరిధిలో బిపిసీఎల్ ఆయిల్ రిఫైనరీ చంద్రబాబు కృషికి నిదర్శనమన్నారు. నెల్లూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు మిగతా భూసేకరణకూడా మొదలైందన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులలోనే కావలి నియోజకవర్గానికి సంబంధించి 98,05,388రూపాయలు సిఎం సహాయనిధికింద లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేశామన్నారు. నమోదుచేసుకున్న నెలరోజుల్లోనే సిఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందిస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదేనన్నారు. ఎన్‌టిఆర్ వైద్యసేవకింద అందుబాటులోకిరాని వైద్యఖర్చులు సిఎం సహాయనిధిద్వారా లబ్దిదారులకు అందచేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో కావలి నియోజకవర్గం మరింత అభివృద్ధిపథంవైపు పరుగులు తీస్తుందన్నారు. 2024వ సంవత్సరం రాష్ట్రంలో వైసిపి అరాచకపాలనను అంతమొందించిందని, టిడిపి పాలనలో ఎమ్మెల్యేగా తాను గెలిచిన సంవత్సరంకూడా ఇదేనన్నారు. ఇది ఎప్పటికి గుర్తుండిపోతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణం టిడిపి అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, చిలకపాటి శ్రీనివాసులు, గుర్రం సునీల్, కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి, ఎర్రం వెంకటేశ్వర్లురెడ్డి, అరుణమ్మ, సురేష్, శ్రీనివాసులురెడ్డి, పనిగల రవి, ఆలపాక రవి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర శేఖర్ రెడ్డితో భేటీ అయిన 49, 50 వ డివిజన్ వైస్సార్సీపీ నాయకులు



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డిని వైసీపీ ముఖ్య నాయకులు కొణిదల సుధీర్ మైనారిటీ నాయకులు హంజా హుస్సేని ఆధ్వర్యంలో 49, 50వ డివిజన్‌ల నుంచి యాభై మంది స్థానిక వై సి పి కార్యకర్తలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు అంశాలపై ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో వారు చర్చించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పనిచేస్తామని వారు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీని బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి సూచించారు.

## శంభుని కాపులను దళితుల జాబితాలో చేర్చడం అన్యాయం



**కావలి, డిసెంబర్31 ప్రభాతవార్త** శంభుని కాపులను దళితుల జాబితాలో చేర్చడం అన్యాయమని దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యస్.మల్లి తెలిపారు. మంగళవారం కావలి ఆర్డీఓ కార్యాలయం ఆవరణంలో దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీఓ వంశీకృష్ణకు వినతి పత్రం అందచేసి మాట్లాడారు. ఎస్సీ కులాల జాబితాను సచివాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలప్రకారం ప్రదర్శించాలని తెలియచేయగా తీరప్రాంత గ్రామాల్లోని సచివాలయాల్లో శంభుని కాపులను (శంభుని రెడ్లు) ఎస్సీ జాబితాల్లో చేర్చి నోటీసుబోర్డులో పెట్టడం దారుణమన్నారు. తీరప్రాంత గ్రామాల్లో ఎస్సీ జాబితాకన్నా 75శాతం వీరిపేర్లే జాబితాలో ఉన్నాయన్నారు. 15 సంవత్సరాలక్రితం వీరిని జాబితానుండి తొలగించి వారి సర్టిఫికెట్లు రద్దుచేశారన్నారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎవరో నాయకుడు చెప్పారని తీరప్రాంత గ్రామాలైన కావలి నుండి మైపాడు వరకు శంభునికాపులను ఎస్సీ జాబితాలో చేర్చినట్లు సచివాలయాల్లో బోర్డులు పెట్టారని తెలిపారు. వారు తెచ్చుకున్న సర్టిఫికెట్లు ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. సచివాలయాల్లో ఈ జాబితాలను ప్రదర్శించడంవలన రెండు కులాలమద్య తగాదాలు పెడుతున్నారన్నారు. ఈ విధంగా జాబితా తయారుచేసి రెండుకులాల మద్య తగాదా పెట్టినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనివెనుక కుట్ర ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, సిహెచ్ వెంటరనత్నం, బాబు, రాధాకృష్ణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో చెడు ప్రభావాలను విడచి మంచిగా మెలగాలి




**కావలి, డిసెంబర్31 ప్రభాతవార్త** సమాజంలో చెడుప్రభా వాలను విడిచి మంచిగా మె లగా లని కావలి అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి విక్రమ్ సిన్హా తెలిపారు. అం తేకాకుండా సమాజంలో గౌర వంగా జీవితం గడపాలన్నారు. కావలి సబ్‌జైల్‌లో మంగళవారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యాయమూర్తి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఖైదీలకు చట్టాలపై అవగాహనకల్పించారు. లీగల్‌ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, జైలు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు కిందపడి మహిళ మృతి

**నెల్లూరు క్రైమ్ డిసెంబర్ 31 ప్రభాతవార్త :** గుర్తు తెలియని రైలు కిందపడి ఒక మహిళ మృతి చెందిన సంఘటన నెల్లూరు నగరంలో చోటు చేసుకుంది. స్థానిక కొండయ్య పాలెం రైల్వే గేట్ సమీపంలో జరిగిన ఈ సంఘటనలో మృతి చెందిన మహిళలకు సుమారు 35 ఏళ్ల వయసు ఉంటుందని, ఆరంజ్ కలర్ పూతల టాప్, మెరిన్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాద విషయం తెలియగానే సంఘటన స్థలానికి చేరుకున్న జి ఆర్ పి ఎస్సై జి. మాలకొండయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు రెండు నెలల పాటు పొడిగింపు

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త జిల్లాలోని వివిధ పత్రికల ఎడిటర్లు/బ్యూరో ఇన్చార్జిలు/డిస్ట్రిక్ట్ ఇన్చార్జిలకు తెలియజేయునదేమనగా, 2023 -2024 కాలానికి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ వారు జారీ చేసిన మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితి తేది 31.12.2024తో ముగియనున్నది. ఈ కార్డుల వాలిడిటీని 28.02.2025 వరకు పొడిగించినందున, 2023 -2024 కాలానికి మీ సంస్థలో అక్రిడిటేషన్ కార్డులు జారీ అయిన వారిలో మీ సంస్థ నుండి తొలగించబడిన జర్నలిస్టు లేదా వైదొలగిన వారు, దివంగతులు అయిన వారి వివరాలుతేది. 3.1.2025లోపు లేఖ ద్వారా తెలియజేయా ల్సిందిగా కోరుతున్నాము. మీ నుండి ఎటువంటి లేఖ అందని ఎడల మీ మీడి యా సంస్థకు జారీ చేసిన అక్రిడిటేషన్లలో ఎటువంటి మార్పులు లేనట్లుగా పరిగ ణించి పొడిగింపుకు ప్రతిపాదించడం జరుగుతుంది. కేవలం అక్రిడిటేషన్ల నిలిపివేత/తొలగింపు మాత్రమే పొడిగింపు జాబితాలో చేపట్టడం జరుగుతుందని, వారి స్థానంలో కొత్త వారికి అవకాశం లేదని తెలియజేయడమైనదనీ డిపిఆర్‌ఓ కార్యాలయం వారు తెలియచేసారు.

## చంద్రబాబు పరిపాలన పేదలకు వరం సమాధి శ్రీనివాసులు



**విడవలూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పెన్షన్ దారులకు పండగ వేడుకలు జరుపుకోవాలని ఆలోచనతో ముందుగానే పెన్షన్లు పంపిణీకి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రజలు రుణపడి ఉంటారని మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు వెల్లడించారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సారధ్యంలో ప్రజల కోసం పనిచేసే కూటమి ప్రభుత్వ పరిపాలన ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారుల నిద్రలేపి పెన్షన్లు పంపిణీ చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది రోహిత, మాజీ సర్పంచ్ సమాధి కృష్ణవేణి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 31, ప్రభాతవార్త** మండల ప్రజలు ప్రతి అడుగు విజయానికి దారి ఏర్పాడాలని నూతన సంవత్సరంలో కొత్త విజ యాలకు దారులు తెరవాలని దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని తహసీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డికోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 సంవ త్సరం వీడి నూతనంగా అడుగుపెడుతున్న సంవత్సరంలో ప్రజలు ఆయురా రోగ్యాలతో కుటుంబాలు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, తోటి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర హోం మంత్రిని క్యాబినెట్ నుంచి తొలగించాలి



**బిట్రగుంట డిసెంబర్ 31 ప్రభాతవార్త:** భారత పార్లమెంటులో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన కేంద్ర హోమ్ శాఖ అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసిన పిదప అతన్ని కేంద్ర మంత్రివర్గం నుండిబర్తఫ్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల తహసీల్దార్ సురేష్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఇటువంటి వ్యాఖ్యల్ని తక్షణమే ఉపసంహరించుకోకపోతే మంత్రివర్గం నుండి తొలగించేలాగా ఉద్యమం చేపడతామన్నారు..

## రాష్ట్రస్థాయిలో గుండెమడకల విద్యార్థిని ప్రతిభ



**వింజమూరు, డిసెంబర్31, ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకల ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థి అంకినపల్లి సాయితేజ కౌసల్ సైన్స్ క్విజ్ -2024లో రాష్ట్రస్థాయిలో విజయం సాధించారు. మంగళవారం స్థానిక పాఠశాలలో ద్వితీయస్థానం సాధించిన సాయితేజను ప్రధానోపాధ్యాయులు జి.ప్రభాకర్‌రెడ్డి, గైడ్ టీచర్ మూలి మాల్యాద్రి అభినందించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విజయవాడలో సోమవారం స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నందు ఎపి సైన్స్ సిటీ మరియు భారత విజ్ఞాన మండలి ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో రాష్ట్ర స్థాయిలో 52పాఠశాలలు పాల్గొనగా అందులో అంకినపల్లి సాయితేజ ద్వితీయస్థానం సాధించి 12వేల రూపాయల నగదు బహుమతిని మెమొంటోను, ప్రశంసాపత్రాన్ని పొందారు. ప్రతి ఏడాది గుండెమడకల పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభను సాధించడం పట్ల విద్యార్థుల కృషితోపాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**వింజమూరు, డిసెంబర్31, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నూతన సంవత్సర శుభా కాం క్షలు తెలిపారు. ఈనూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని కోరారు. యువత ఉజ్వల భవిష్యత్తు , కొత్త అవకాశాలను అన్వేషించడానికి, అందిపుచ్చుకోవడానికి , నూతన లక్ష్యాలను సాధించడానికి ఈనూతన సంవత్సరం ప్రేరణగా నిలుస్తుందన్నారు. 2024లో జరిగిన సార్వత్రికి ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలను తనను ఆదరించి ఎమ్మెల్యేగా విజయాన్ని సొంతం చేసుకునేలా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నాయకులకు, జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**వింజమూరు, డిసెంబర్31, ప్రభాతవార్త:** వింజమూరు మండలం వెంకటాద్రి పాళెంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ ను ఒక్కరోజు ముందుగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అందించామని టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లబ్ధిదారుల్లో రానున్న నూతన సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవాలని, ఆనందంగా ఉండాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేతృత్వంలో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు కృషి చేస్తున్నారన్నారు. టిడిపి నాయకులు ఆనంద్, అశోక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు



**వింజమూరు, డిసెంబర్31, ప్రభాతవార్త:** వింజమూరులోని తిరుమలానగర్‌లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి అమ్మవారికి , వెంకటేశ్వరస్వామికి తిరుప్పావై సేవలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా వెలుగోటి కృష్ణ -సుమలతలు కుటుంబ సభ్యులు ఓంస్వరూప్, కుషిల్‌సాయిలు ధనుర్మాస పూజలకు పుష్పాలు , ఫలాలతో ఆలయానికి చేరుకొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరుమలాచార్యులు, ధర్మకర్తలు కాసారాఘవరెడ్డి, రవీంద్రరెడ్డి, రఘునాధరెడ్డిలు పర్యవేక్షించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**కందుకూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025వ సంవత్సరంలోనియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో ఆనందాలు సుఖసంతోషాలు వెల్లివిరియాలని నియోజకవర్గ ప్రజ లందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ నూతన సంవత్సరంలో మీకు భగ వంతుడు ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని, మీ రు ప్రారంభించిన ప్రతి పనిలో గెలుపు పొందాలని కోరుకుంటూ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## పట్టణ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కందుకూరు, డిసెంబర్ 31, ప్రభా తవార్త** కొత్త ఆకాంక్షలు.. ఆశయాలతో నూ తన సంవత్సరంలోకి అడుగుపెడు తున్న తరుణంలో ప్రతి ఒక్కరికి మన స్ఫూర్తిగా శుభాకాంక్షలు తలెఇయజేస్తు న్నాను. గతం అందించిన అనుభ వాల తో కొత్త ఏడాదిలో ముందుకు సాగాలి. 2025 సంవత్సరంలో కందుకూరు ప్రజలు తీసుకున్న నిర్ణయం పురోగతికి మేలు మలుపు కావాలి. ప్రజా నిర్ణయం ఖచ్చితంగా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, శాంతి భద్రతలపై ప్రభావం చూపిస్తుంది. 2025 సంవత్సరం అందరిలో కొత్త ఉత్సాహాన్ని, సుఖ సంతోషాలను అందించాలని ఈ నూతన ఏడాదిలో మీ జీవితాలు సుఖ సంతోషాలకు నెలవు కావాలని, నిర్ధేశించుకున్న లక్ష్యాలు విజయవంతం కావాలని కోరుకుంటున్నాను.

## చెత్త నుండి సంపద కేంద్రాలకు పూర్వ వైభవం



**కోవూరు, డిసెంబరు 31ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ఇనమ డుగు, లేగుంటపాడు , వేగూరు పంచాయతీల్లో ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాలను మంగళవారం కోవూరు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెత్త నుండి సంపద కేంద్రాల్లో ఎరువులు తయారు చేసేందుకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఉపయోగించుకునేలా సంబంధిత గ్రామ పచాయతీ పాలకవర్గాలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కేంద్రాల్లో తయారయ్యే ఎరువును రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పాటూరులో ఉన్న చెత్త నుండి సంపద కేంద్రం కూడా పైకప్పుల లేదని వాటిని రేకులతో షెడ్ లాగా తయారు చేసేలా సంబంధిత పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, వేగూరు సర్పంచ్ అమరావతి, పంచాయతీ కార్యదర్శి సలీమ్, నాగరాజు, టీడీపీ సీనియర్ నాయకులు కరేటి శ్రీనివాసులు, వేగూరు సుబ్బానాయుడు, తదితరులు ఉన్నారు.

## రూ.80 వేల కోట్లతో నదుల అనుసంధానం

### - రూ.860 కోట్లతో రోడ్ల మరమ్మత్తులు
### - కాంట్రాక్టర్లకు రూ.1070కోట్లు చెల్లింపు
### - వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో కూటమితో కలిసి, కరువును ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.80వేల కోట్లతో నదులను అనుసంధానం చేసేందుకు చర్యలు చేపట్టిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు వెల్లడించారు. మంగళవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు బీజేపీ గతుకుల రోడ్ల బతులకుల నుంచి కలిగించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ సరైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకెళ్తున్నాడన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి 100 మీటర్లకు గుంతలుగా ఉన్న రోడ్లను అభివృద్ధి చేసి ప్రజలకు గుంతలు లేని రోడ్లుగా మార్చేటుటువంటి లక్ష్యంతో అధికారంలోకి వచ్చి కేవలం 6 నెలల వ్యవధిలో 11 వేల కిలోమీటర్ల పరిధిలో ఉన్న రోడ్లను గుంతల రహిత రోడ్లుగా రూ.860 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మాణం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి న ఒక వెయ్యి రూ.70కోట్ల బకాయిలను చెల్లిస్తూ అదనంగా రోడ్ల నిర్మాణానికి ఖర్చు పెడుతుందని వివరించారు. తమ ప్రభుత్వం చాలా మంచి ప్రభుత్వమని, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రోడ్లను సంక్రాంతి కానుకగా తెచ్చిపెడుతుందని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. గత ప్రభుత్వం జగన్ నివాసం తాడేపల్లికి వైజాగ్ ఋషికొండకు మాత్రమే రోడ్ల నిర్మాణం చేసిందని శ్రీనివాసులు మండిపడ్డారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సామాన్యుల, సాధారణ పౌరుల కొరకు గ్రామాలను నగరాలకు అనుసంధానం చేసే విధంగా పని చేస్తుందని అందులో ఏ మాత్రం అతిశయోక్తి లేదని సామంచి తెలిపారు. గతుకుల రోడ్లతో నిత్యం ఆసుపత్రుల పాలవుతున్న వాహన చోదకులు వారి వాహనాల రిపేర్లతో నష్టపోతున్న యజమానులకు విముక్తి లభించనుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రోడ్లను చూసి పక్క రాష్ట్రాల నేతలు అపహాస్యం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రస్తుతం సగౌరవంగా ఆంధ్రప్రదేశ్ రోడ్లను అద్దంలా మార్చే ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తున్నారన్నారు. సంక్రాంతి లోపు 11 కిలోమీటర్ల గొంతలు లేని రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా ఈ సంక్రాంతికి అందరూ ఆనందంగా కొత్త రోడ్లపై ప్రయాణం చేసి అమత సొంత గ్రామాలు చేరుకోవచ్చు మరో వైపు తెలుగు తల్లికి జలహారతి పేరుతో రూ.80వేల కోట్ల అంచనాలతో గోదావరి, బనకచర్ల అనుసంధానంతో కరువును నీటి ఎద్దడిని ఎదుర్కొనే విధంగా అంచనాలు రూపొందిస్తూ కేంద్రం సాయంత్రం చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకుని తాము చేసిన తప్పేంటో తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శి దువ్వూరు పరశురామ్, కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఇండ్ల రాఘవయ్య, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్, బీజేపీ సీనియర్ నాయకులు జయచంద్ర, బాలకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

## మండలంలో 94 శాతం పింఛన్లు పంపిణీ



**కోవూరు, డిసెంబరు31ప్రభాతవార్త :** కోవూరు మండలంలో మంగళవారం అన్ని సచివాలయాలకు సంబంధించి పింఛన్‌ల పంపిణీ 94 శాతం పూర్తయిందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన కోవూరు మండల పరిధిలోని సాయిబాబా గుడి వీధి, చెర్లోపాలెం, లేగుంటపాడు, ఇనమడుగు తదితర ప్రాంతాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో పింఛన్లు తీసుకుని మంణించిన భర్తకు సంభంధించి వారి భార్యకు ఈ నెలలో పింఛన్లు అందించేలా ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆ విధంగా 17మందికి మంగళవారం పింఛన్లు పంపిణీ ప్రక్రియ అందజేయడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## కోవూరు సబ్ డివిజన్‌లో 65 శాతం పశుగణన



**కోవూరు, డిసెంబరు31ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలానికి సంబంధించి పశు గణన కార్యక్రమం మంగళవారం నాటికి 65 శాతం పూర్తి కావడం జరిగిందని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య పేర్కొన్నారు. స్థానిక శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ పశుగణనకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఈ పశు గణన వలన రైతులకు ఎన్నో ఉపయోగాలు కూడా ఉన్నాయన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా విడుదల చేసే పథకాలు అర్హత కలిగిన పాడి రైతులకు అందించేందుకు ఈ గణన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రధానంగా ఈ పశుగణన చేపట్టే గ్రామ సహాయకులకు ఎనిమిరేటర్లకు రైతులకు సహకరించి పూర్తి సమాచారం అందించాలన్నారు. వారి దగ్గర ఉన్న గేదెలు, ఆవులు, పశువులు, కోళ్లు, గొర్రెలు, మేకలతో పాటు ఇతరత్రా ఎటువంటి జంతువులు ఉన్నా ఈ సర్వేకు వచ్చిన ఎనిమిరేటర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. మంగళవారం నాటికి కోవూరు మండలానికి సంబంధించి 22123 గృహాలకు గణన చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 14198 గృహాలకు పశుగణన పూర్తయిందన్నారు. అదేవిధంగా విడవలూరు మండలానికి సంబంధించి 14079 గృహాలకు గానూ..10119 గృహాలకు ఈ గణన పూర్తికావడం జరిగిందన్నారు.

## రైతులు ఎరువుల యాజమాన్యం తప్పక పాటించాలి




**కోవూరు, డిసెంబరు31ప్రభాతవార్త :** రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడుకోవాలని అధిక యూరియా వాడడం వలన రైతుకు సాగుఖర్చు పెరగడమే కాకుండా తెగుళ్ల ఉధృతి పెరిగేందుకు అవకాశం ఉంటుందని మండల వ్యవసాయాధికారి ఇందిరావతి తెలిపారు. కోవూరు మండలం వేగూరు, లేగుంటపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కోవూరు మండలంలో వరి సాగు అధిక శాతం పిలకల దశలో ఉందన్నారు. దుక్కిలో కాంప్లెక్స్ ఎరువులు వేయని వారు మొదటి దఫాలో కాంప్లెక్స్ ఎరువులు , పొటాష్‌ను వాడుకోవాలన్నారు. ఈ సమయంలో కొంతమేర యూరియా వాడుకోవాలి గానీ ఎక్కువ మంది రైతులు యూరియా మొదటి దఫాలో వేసి రెండవ సారి కాంప్లెక్స్ ఎరువులు వాడుతున్నారన్నారు. కాంప్లెక్స్ ఎరువులు తొలి దశలో వేయడం వలన భాస్వరం ఎరువు పిలకలు బాగా వేసి వేర్లు బాగా ఉత్పత్తి అవుతాయన్నారు. యూరియా అధిక మోతాదులో వాడడం వలన పురుగులు తెగుళ్ల బారిన పడతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు ఒక ఎకరాకు 105 కిలోలు మాత్రమే వాడుకోవాలన్నారు. యూరియాతో పాటు పొటాష్‌ను ఒక దఫాలో 15 లేక 20 కిలోలు వాడితే పైరుకు వ్యాధి నిరోధక శక్తి వచ్చి పురుగులు తెగుళ్ల బారిన పడకుండా ఉంటాయన్నారు. ప్రస్తుతం రైతులు సాగు చేసిన బీపీటీ 5204, కేఎన్‌ఎం 1638 రకాల్లో జింక్ లోపం కనిపిస్తుందని, మొదట జింక్ లోపం నివారణ చేసుకుని అనంతరమే యూరియా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుజాత, రైతులు ఉన్నారు.

## కొత్తగా వితంతు పించను



**వలేటివారిపాలెం డిశంబరు 31, ప్రభాతవార్త** మండలంలోని రామచంద్రాపురం నివాసి దొక్కా యానాదమ్మకు కొత్తగా డిశంబరు నుంచి వితంతు పించను మంజూరు చేశారు. లబ్దిదారు భర్త మృతిచెందడంతో ఆయన పించనును బార్యకు వెంటనే శాంక్షన్‌చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక టీడీపీనేతలు సిరిగిరి కొండారెడ్డి ,బక్కముంతల మాల్యాద్రి, గ్రామపెద్దలు పల్లాల వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో మంగళవారం రూ4వేలను రామచంద్రాపురంలో లబ్దిదారునికి అందచేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముందస్తు న్యూఇయర్ వేడుకలు





**కోవూరు డిసెంబర్ 31 ప్రభాతవార్త** కోవూరులోని కోనమ్మ తోటలో ఉన్న న్యూ లిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మద్యమ పాఠశాలలో మంగళవారం ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వై నందకిషోర్ మాట్లాడుతు ఈ సారి నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పలు సంగీత కార్యక్రమాలు తల్లిదండ్రులను కూడా ఎంతోఆకట్టుకున్నాయి. న్యూఇయర్ కేకును కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణిచేశారు. హెడ్‌మాష్టర్ కోటయ్య, ఉపాధ్యాయులున్నారు.

## నిరుద్యోగులకు శిక్షణ,ఉపాధి:ప్రభుకుమారి



**వలేటివారిపాలెం డిశంబరు 31, ప్రభాతవార్త** ప్రధమ్ అనే సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ,ఉపాధి కల్పిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి ప్రభుకుమారి తెలిపారు. ఐటీసీ మరియు ప్రధమ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె నిరుద్యోగులకు సూచించారు. మంగళవారం ఆమె తన విధి నిర్వహణలో బాగంగా మండలంలోని పోకూరు సచివాలయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18-30 మద్య వయస్సుగల నిరుద్యోగులకు ఒకేషనల్ స్కిల్స్ కోర్సులలో 45రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కాలంలో ఉచితబోజ నవసతితోపాటు యూనిఫామ్, షూస్, స్టడీమెటీరియల్ ఉచితంగా ఇవ్వనున్నట్లు ఆమె చెప్పా రు. ఎలెక్ట్రీషి యన్, వెల్డింగ్, హాస్పటాలిటీ, ఆటోమేటివ్, హెల్త్‌కేర్ తదితర కోర్సులలో శిక్షణకు అవకాశం ఉందన్నారు. బాపట్ల, గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాలో ఆధునిక వసతులు, ఆహ్లాదకర వాతావరణంలో సుశిక్షితులైన ఇన్‌స్ట్రక్టర్స్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు కుమారి తెలిపారు. ఆసక్తి అర్హత గల ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అభ్యర్థులు పూర్తి వివరాలకు 1800 12000 4007అను టోల్‌ఫ్రీ నంబరులో సంప్రదించవచ్చని ప్రభుకుమారి సూచించారు.

## ఆదరణ కేంద్రానికి ప్రేమకుమారి వితరణ



**బిట్రగుంట డిసెంబర్ 31 ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రం లోని అనాధలకు లింగసముద్రం మండలం వీరరాఘవుని కోట గ్రామానికి చెందిన మంగళవారం మందా ప్రేమకుమారి 20 వేలు విలువైన బియ్యం, అందరికి పాదరక్షలు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రేమకుమారి మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలో వారికి సహాయం చేయాలనే ఆలోచన ఎప్పటి నుంచో ఉందని ఆదరణ కేంద్రంలో వారిని చూచి మనసు చలించి పోయిందని తనవంతు సహాయం చేశానని ఆదరణ కేంద్రం నిర్వహిస్తున్న సింహాద్రి భవానిలకు కృతజ్ఞతలుతెలుపుతున్నామన్నారు ప్రేమకుమారి తండ్రి చెరుకూరి ఆశీర్వాదం పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలు చట్టాలపై మరింత అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, డిసెంబరు31ప్రభాతవార్త** ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామం గిరిజన కాలనీలో మంగళవారం పౌరహక్కులదినం కార్యక్రమాన్ని చేపట్టారు. మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేకమైన చట్టాలు రూపొందించడం జరిగిందని వాటిని వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి పౌరహక్కుల దినాన్ని ప్రతి నెల ఎస్సీ, ఎస్టీ ఏరియాలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలో పొందుపరచివున్నారన్నారు. ఎస్టీ, ఎస్సీ ఏరియాలో ఎక్కడైనా దళితులు గాని, గిరిజులు గాని ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అలాంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసు కురా వాలని తహసీల్ధారు సూచించారు. వచ్చి సమస్యలు అక్కడిక్కడే పరిష్క రించేలా చర్యలు తీసుకొటామన్నారు. ఎక్కడైనా దళితులు, గిరిజులు గాని వివక్షతకు గురవుతుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి గ్రామ సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

**కావలిరూరల్, డిసెంబర్31 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు పెన్షనర్లు ,ఫ్యామిలి పెన్షనర్లు ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీవరకు తమ లైఫ్ సర్టిఫికెట్లను ట్రెజరి కార్యాలయంలోకాని, పెన్షర్స్ అసోసియేషన్ కార్యాలయంలోకాని, నెట్‌సెంటర్లలో కాని, ఆధార్‌ఫేస్ ఆర్డీ ద్వారా ఇంటిలోనుండికాని సమర్పించవచ్చునని కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అద్యక్షులు ఆకుల రమణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంనందు జనవరి 1వతేదీ నుండి లైఫ్ సర్టిఫికెట్లను చేస్తారని ఇందుకుగాను పెన్షనర్లు తమ ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డుకు అనుసంధానమైన నెంబరుగల ఫోన్, పిపిఓ నెంబరు, సిఎఫ్,ఎమ్ఎస్ ఐడి నెంబరు,పెన్షన్‌పొందు బ్యాంకు అకౌంట్ నెంబరు తీసుకురావల్సి ఉంటుందని తెలియచేశారు. కావలి ట్రెజరి పరిధిలోని పెన్షనర్లేకాక ఇతర ట్రెజరి పరిధిలోని పెన్షనర్లుకూడా ఈ అవ కాశాన్ని వినియోగించుకుని సకాలంలో తమ లైఫ్‌సర్టిఫికెట్లను సమర్పిం చుకోవాల్సిందిగా తెలియచేశారు.

## బుచ్చి బిజెపి మండలాధ్యక్షుడు సిద్దన మనోహార్‌రెడ్డి



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** మండలం బిజెపి మండ లాధ్యక్షులుగా సిద్దన మనోహార్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.ఎన్నికల అదికారి బాస్కర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ్‌కుమార్ ఆయనకు డిక్లరేషన్ అందజేశారు.ఈ సందర్భంగా బిజెపినాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఆయనను శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మనోహార్‌రెడ్డి మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో రాష్ట్ర, జిల్లా,మండల నాయకుల సహకారంతో పనిచేస్తు గ్రామస్దాయిని నుండి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. బిజెపి నాయకులందరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ బిజెపి మండలాద్యక్షులు గండి రఘురామయ్య, సీనియర్ బిజెపి నాయకులు డాక్టర్ కృష్ణారెడ్డి ,డాక్టర్ రాఘవరెడ్డి, బిజెపి రాష్ట్రస్దాయి నాయకులు చేవూరు వినయ్‌నారాయణ,గంజం పెంచలప్రసాద్, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## హోమ్‌మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుండి తొలగించాలి



**కావలిరూరల్, డిసెంబర్31 ప్రభాతవార్త** భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా అవమా నకరంగా మాట్లాడినదానికి ఆయనను మంత్రివర్గంనుడి తొలగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట్రకమిటి సభ్యులుటి. మాల్యాద్రి,కావలి మండల అద్యక్షులు పి.సీతారామయ్య, కార్యదర్శి ఎం.రాధాకృష్ణయ్యలు తెలియచేశారు. కావలి మండల ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాటకమిటి ఆధ్వర్యంలో మంగళవారం కావలి ఆర్డీఓ వంశీకృష్ణకు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. గత 20 రోజుల కిందట హోమ్‌మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవహేళన చేశారని ఈ దుర్మార్గాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు, ప్రజాతంత్రవాదులు ఖండించి రాజీనామా చేయాలని కోరుతున్నామని తెలియచేశారు. అయినా, అమిత్‌షా రాజీనామా చేయకపోగా బిజెపి ఎదురుదాడిచేసి నిమ్మకు నీరెత్తినట్లుంటుందని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న టిడిపి, జనసేన, ప్రధానప్రతిపక్షం ఇంత దుర్మార్గంమీద కనీసం ఖండించలేదని తెలియచేశారు. తక్షణం రాష్ట్రపతి జోక్యంచేసుకుని మంత్రివర్గంనుండి అమిత్‌షాను తొలగించాలని డిమాండ్ చేస్తున్నామని తెలియచేశారు.

## కావలి కాలువ పనులు పరిశీలన



**దగదర్తి, డిసెంబర్31 ప్రభాతవార్త** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశానుసారం సంగం నుండి చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సిబిఆర్) కావలి కాలువమీద జరుగుతున్న పనులను మంగళవారం సోమశిల ప్రాజెక్టు నెల్లూరు ఎస్ఈ బివి రమణారెడ్డి, ఈఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు, తెలుగు దేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరిలు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, జెఈ వినయ్‌కుమార్, రమణయ్య, టిడిపి నాయకులు పులి శీనయ్య, తదితరులు హాజరయ్యారు.

## తూతూ మంత్రంగా రెవిన్యూ సదస్సులు



**వరికుంటపాడు,డిసెంబర్ 31,ప్రభాతవార్త** : రెవిన్యూ పరంగా నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులు మండలంలో తూతూ మంత్రంగా సాగుతున్నాయి. మంగళవారం మండలంలోని మహ్మదాపురం గ్రామంలో జరిగిన సదస్సు కు మండల అధికారులు సమయానికి రాకపోవడంతో కింది స్థాయి అధికారులకు తమ గోడును చెప్పుకునేందుకు ప్రజలు నిరసక్తత చూపారు.అర్జీలు ఇచ్చిన తమ సమస్యలు పరిష్కారం కావని ప్రజలు ఈ సదస్సును పట్టించుకోవడం లేదు .అలాగే ఈ రెవిన్యూ గ్రామ పరిధిలో గతంలో జరిగిన రీ సర్వేలో తమ సమస్యలు చెప్పిన అప్పటి సర్వే చేసేవారు పట్టించుకోకపోగా సాగులో ఉన్న భూములను సైతం మార్చి వేశారనే విమర్శలు గుప్పిస్తున్నాయి.సర్వే ను సక్రమంగా చేయకుండా వారి ఇస్టానుసారంగా చేసారని గ్రామస్తులు చర్చించుకోవడం విశేషం..కాబట్టి ఇప్పటికైన ఈ సదస్సు సంబందిత అధికారులు హాజరై రైతుల సమస్యలను తెలుసుకొని,పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు - మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు,డిసెంబర్31,ప్రభాతవార్త:** ఆంగ్లనూతన సంవత్సరాన్ని పుంస్కరించుకొని ఆత్మకూరు నియోజ కవర్గ ప్రజలకు, అధికారులకు, వైసిపి శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ మండల అధ్యక్షుడుగా మల్లి రవి



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ సం స్థాగత ఎన్నికల్లో భాగంగా నీలగిరి సంఘం 34,35,36,37,38 డివిజన్ల మండలాధ్యక్షుడుగా రెండోసారి మల్లి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లీ రవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను రెండోసారి కూడా మండల అధ్యక్షుడుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తన ఎంపికకు సహకరించిన మండలంలోని బూత్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంపులూరు భాస్కర్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు యాకసిరి ఫణి రాజు, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు రాజేంద్రప్రసాద్, రాహుల్, రమేష్, రాజేష్, రాజశేఖర్, మల్లిఖార్జున్, మధు, ప్రదీప్, వెంకటఎస్వామి, నారాయణ, గురవయ్య, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగాపురం బీజేపీ మండల అధ్యక్షుడిగా అడపాల మదన్‌సాయిరెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా ఎలక్షన్ కమిటీ ఏఆర్ఓ భాస్కర్ గౌడ్, మండల ఆర్ఓ యరబోలు రాజేష్, మండల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించి కిరణ్ కుమార్ మద్దతు తెలుపగా బూత్ అధ్యక్షులు అందరి ఆమోదంతో అడపాల మదన్ సాయిరెడ్డిని ఏకగ్రీవంగా రామలింగపురం మండలం 1,2,13, 17,18,19 డివిజన్ల అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగింది పై కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంశీధర్, కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మండల ఇన్‌ఛార్జీ దాసరి రాజేంద్రప్రసాద్, మాజీ అధ్యక్షులు చిలకపాటి శ్రీనివాసులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిణి, చిలకల ప్రవీణారెడ్డి, గంటా విజయశ్రీ, సుమతి, సుబ్బారావు, మురళి రాధాకృష్ణారెడ్డి, సునీల్‌రెడ్డి, నారాయణ, వినోద్, ముని, సురేష్, లోకేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సదస్సులను రైతులు ఉపయోగించుకోవాలి



**కోవూరు, డిసెంబరు31ప్రభాతవార్త :** గ్రామాల్లో రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు.మండలం చెర్లోపాలెం గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు రెవెన్యూపరంగ ఆఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారానికి గానూ ఈ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, రెవెన్యూ పరంగా ఎటువంటి సమస్య ఉన్నా రైతులు లిఖిత రూపంలో ఒక అర్జీని ఇస్తే వాటిని నిశితంగా పరిశీలించి రైతులకు న్యాయం చేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 5 అర్జీలను స్వీకరించారు.మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి , పంచాయతీ కార్యదర్శి, రైతులు ఉన్నారు.

## యువనేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ఇందుకూరుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలో స్థానిక యువనేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ముందస్తుగా అట్టహాసంగా జరిగాయి. జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సరంతో పాటు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి జన్మదినం కావడం విశేషం. ఇందులో భాగంగా ముందు రోజు అభిమానులు ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. అలాగే మండలంలోని ప్రతి గవర్నమెంట్ హైస్కూల్లో పిల్లలకు నిత్యవసర వస్తువులతో పాటు చాక్లెట్లు, వాటర్ బాటిల్స పలు ఫలహారాలతో ఒక బాక్స్ పంపిణీ చేశారు. మండలంలో సుమారు 4500 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉండగా హైస్కూల్లో ప్రతి పిల్లవాడికి ఆయన అభిమానులు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 4500 మంది పిల్లలు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డిని ఆశీర్వదించారు. సంతోషంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు, జన్మదిన శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. అలాగే స్కూల్లోని ఉపాధ్యాయులకు డైరీతో పాటు, వాటర్ బాటిల్, కిట్, మరిన్ని వస్తువులు పంపిణీ చేశారు. మునుపెన్నడు లేని విధంగా ఇంత మంది పిల్లలకు పంపిణీపై కళ్యాణ్‌రెడ్డి జన్మదిన పురస్కరించుకుని అభిమానులు కార్యక్రమాన్ని నిర్వహించ దంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ గంపల సుబ్రహ్మణ్యం, అమ్మ హ్యాచరీ అధినేత, హాచరీస్ అసోసియేషన్ ట్రెజరర్ దుగ్గా శంకర్‌రెడ్డి, కొండూరు వెంకటరమణారెడ్డి, కృష్ణారెడ్డి, స్థానిక మండల బీజేపీ నేత కేతిరెడ్డి, అవినాష్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న నరేష్‌నాయుడు



**సంగం డిసెంబర్ 31 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామానికి చెందిన కంచర్ల నరేష్‌నాయుడు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో లక్ష రూపాయాలు శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి నరేష్‌నాయుడ్ని అభినందించారు.ఈకార్యక్రమంలో కంచర్ల నారాయణనాయుడు, రామచంద్రయ్య,కృష్ణయ్య,జబ్బార్, ఈశ్వరయ్య ,మైనార్టీనాయకులు, పాల్గోన్నారు.

## పెన్షన్లు పంపిణీలో టిడిపి నాయకులు



మర్రిపాడు, డిసెంబర్31 ,ప్రభాతవార్త :మండలంలోని పడమటి నాయుడుపల్లిలో మంగళవారం ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు ఉదయం 6గంటలకు గ్రామ సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు సంయుక్తంగా కలిసి పెన్షన్లు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పడచల శ్రీనివాసులుయాదవ్ పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. ఈమేరకు 4వేల రూపాయలకు పెంచి ప్రతినెలా 1వ తేదీ లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి నగదును పంపిణీ చేస్తున్నా మన్నారు. 1వ తేదీ సెలవు దినం కావడంతో ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందోత్సాహాలువ్యక్తంచేస్తున్నారు.గ్రామ, సచివాలయఅధికారులు పాల్గొన్నారు.

## ఠాగూర్‌స్కూల్లో రంగవల్లుల పోటీలు





**అనుమసముద్రంపేట, డిసెంబర్31,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఏఎస్‌పేటలోని ఠాగూర్ పాఠశాలలో మబంగళవారం సంక్రాంతి రంగవల్లుల పోటీలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్.వి.రమణారెడ్డి ఆధ్వర్యంలో హెడ్మాస్టర్ దొరస్వామిరెడ్డి ఈ పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో 87మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో 10వ తరగతి విద్యార్థి జి.తేజశ్రీ మొదటి బహుమతి, 8వ తరగతికి చెందిన హారిక ద్వితీయ బహుమతి, 6వ తరగతికి చెందిన సి.హెచ్.లక్ష్మీప్రణతి తృతీయ బహుమతులను సాధించారు. 10వ తరగతికి చెందిన ఎస్.డి.సోఫియా బహుమతిని పొందడం జరిగింది. పాల్గొన్న 87మంది లో 17మంది ముస్లిం మైనార్టీలకు చెందిన వారని తెలియజేయానికి సంతోషంగా ఉందన్నారు. గెలుపొందిన వారికి కెనరా బ్యాంక్‌మేనేజర్ వెంకటేశ్వర్లుబహుమతులనుఅందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుంది
### ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**వెంకటాచలం,డిసెంబర్ 31,ప్రభాతవార్త:** విద్య తోనే రాష్ట్ర ప్రగతిని అభివృద్ది పదంలో నడిపించ వచ్చని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.మండల పరిధిలోని గొలగమూడి వద్ద ఉన్న ఇండియన్ టూరిజం ఇనిస్టిట్యూట్ లో ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమంలో సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 1,2 తరగతుల నుంచి విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందిచడం ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ద వచ్చన్నా రు శిక్షణ ద్వారా విద్యార్థులకు మంచి క్రమశిక్షణ సబ్జెక్టల్ల పై అవగాహన పెంచుకోవచ్చన్నారు.శిక్షణ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.ఏ ఊరుకు వెళ్లినా గిరిజన బిడ్డలు బడికి దూరంగా ఉంటున్నారని ఆ పిల్లలందరినీ బడికి తీసుకొచ్చే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయు లు ,నాయకులు నాగేంద్ర ప్రసాద్ వొమ్మి సురేంద్ర మండల టిడిపి నాయకులు కార్యకర్తలు మండల టిడిపి అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ పాల్గొన్నారు

## జనవరి 3న జిల్లా స్ధాయి వైజ్ఞానిక ప్రదర్శన



నెల్లూరు,డిసెంబరు31 ప్రభాతవార్త-విద్య జనవరి మూడున జిల్లా స్దాయి వైజానిక ప్రదర్శన నిర్వహించనున్నామని, అందరూ సమీష్టిగ కష్టపడి ఈ ప్రదర్శనను విజయవంతం చేయ్యాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఆర్.బాలాజీరావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్దానిక డీఈఓ కార్యాలయంలో ప్రదర్శన నిర్వహణ కమిటీలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 28న పాఠశాల స్దాయిలో,30న మండలస్దాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో మండలానికి మూడు నమూనాలు చోప్పున 150 నమూనాలతో ఈనెల 3న నగరంలోని స్దానిక స్టోన్‌హౌస్ పేటలోని ఆర్ఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నామన్నారు. నిర్వహణ కమిటీ,రిజిస్ట్రేషన్,ఆహ్వాన,ఫుడ్, మంచీరు,పారిశుద్యం, క్రమశిక్షణ, డాక్యుమెంటేషన్ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అంకితభావంతో పనిచేసి విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ జానకిరామ్, జిల్లా సైన్స్ అధికారి కరుణాకరన్, డిసీఈబి కార్యదర్శి రామ్‌కుమార్, ఎంఈఓ తిరుపాలు, మురళీధర్, శ్రీనివాసులురెడ్డి, అంకయ్య, ప్రధానోపాధ్యాయులు కనకరాజు, మధుసూధన్, శేషయ్య, తిరుమల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, డిసెంబరు 31ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మార్గశిర మంగళవారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి
### - మండలాధ్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** నూతన సంవత్సరంలో మండలంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని మండలాధ్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు కాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2025లో సమృద్ధిగా పాడి పంటలు పండి రైతులందరు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో కోవూరు నియోజకర్గం,బుచ్చిరెడ్డిపాళెం మండలం మరింత అభివృద్ధి చెందాలని ఆయన కాంక్షించారు.మండల కూటమినాయకులు,ప్రజలకు ఆయన ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న ప్రముఖ వస్త్రవ్యాపారి మారుతి
### ఎమ్మెల్యే దగుమాటి ప్రశంశలు అందుకున్న గాదంశెట్టి



కావలి, డిసెంబర్31 ప్రభాతవార్త కావలి పట్టణంలోని శివాణి, మారుతి షాపింగ్‌మాల్స్ అధినేత, ప్రముఖ వస్త్రవ్యాపారి గాదంశెట్టి మారుతిబాబు టిడిపి శాశ్వత సభ్యత్వానికి లక్షరూపాయలు మంగళవారం చెల్లించి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేతులమీదుగా గుర్తింపుకార్డును అందుకున్నారు. మారుతిబాబు కావలి ఎమ్మెల్యే దగుమాటి ప్రశంశలు అందుకున్నారు. గాదంశెట్టి మారుతి లక్షరూపాయలు చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వాని తీసుకున్న విషయం బాగా వైరల్ అయింది. పట్టణంలో చర్చనీయాంశానికి దారితీసింది.

## ఘనంగా మొదలైన ముగ్గురమ్మల జాతర...



**అల్లూరు,డిసెంబర్ 31 ప్రభాతవార్త:** అల్లూరు గ్రామ దేవతలైన శ్రీ గంగమ్మ శ్రీ కలగోళమ్మ శ్రీ పోలేరమ్మ జాతరకు అమ్మవారిని ఆలయాలను ప్రత్యేక పూలతో అలంకరించగా మంగళవారం ఉదయాన్నే అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు పూజలు అనంతరం ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ అల్లూరు ఊరు గ్రామంలో పోలేరమ్మ చెట్టు వద్ద చద్ది నివేదన అల్లూరు ఊరు చివర పెట్రోల్ బంకు వద్ద ఉన్న పోలేరమ్మ కల్పవృక్షం నుండి అల్లూ



రుపేటలో వెలిసి ఉన్న పోలేరమ్మకు చద్ది నివేదించేందుకు ఊరేగింపుగా మహిళలు చద్దికుండలను నెత్తిన పెట్టుకొని కాటంరెడ్డి విష్ణుప్రియమ్మ ఆధ్వర్యంలో వందల సంఖ్యలో మహిళలు ఊరేగింపుగా చద్దికుండలను నెత్తిన పెట్టుకొని భక్తిశ్రద్ధలతో అల్లూరుపేట లో వెలిసిన గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారికి సద్దినివేదించారు అనంతరం బంగారు చీరలో దర్శనమిస్తున్న పోలేరమ్మను మహిళా భక్తులు దర్శించుకున్నారు అల్లూరు ఊరు గ్రామంలో ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ గంగమ్మ శ్రీ కలుగోళమ్మను కావాలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి రాజకీయ నాయకులు అధికారులు భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకోన్నారు సాయంత్రం వేళ అల్లూరు లోని పురవీధులు ప్రత్యేక విద్యుత్ దీప అలంకరణలతో మెరిసిపోగా నూతన సంవత్సర వేడుకలు అర్ధరాత్రి నుండి మొదలవుతుండగా అమ్మవార్ల ను దర్శించుకునేందుకు భక్తులు యువత వేల సంఖ్యలో విచ్చేయగా సాంస్కృతిక కార్యక్రమాలు హైదరాబాద్ వారిచే సినిమా టీవీ కళాకారులతో స్టేజి కార్యక్రమాలు ప్రజలును ఆకట్టుకున్నాయి మంగళవారం అర్ధరాత్రి శ్రీ గంగమ్మ శ్రీ కలుగోళమ్మ శ్రీ పోలేరమ్మ అమ్మవార్లు ప్రత్యేక పూల అలంకరణ విద్యుత్ అలంకరణ బాణాసంచా వేడుకలు మంగళ వాయిద్యాలు నడుము అల్లూరు ఊరు గ్రామంలో గ్రామోత్సవం మొదలవుతుంది

## అన్నారెడ్డిపాళెంలో రెవిన్యూ సదస్సు



**సంగం డిసెంబర్ 31 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని సచివాలయం వద్ద రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమం లో తహసిల్దారు సోమ్లానాయక్ పాల్గోని ప్రజల వద్ద నుండి రెవిన్యూ సమస్యలపైన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో 15 రెవిన్యూ గ్రామాలలో రెవిన్యూ సదస్సులు పూర్తి అయ్యాయని అన్నారు.మరో రెండు గ్రామాలలో పూర్తి చేయాల్సి వుందని చెప్పారు, మండలం మొత్తం 206 అర్జీలు రాగా అందులో 40 అర్జీలకు సంబదించి సమస్యలు పరిష్కరించినట్లు ఆయనతెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్ఐ నారాయణ, ఆర్‌సిడిప్యూటి తహ సిల్దారు గిరి, సర్వేయర్ శివరంజని, విఆర్ఓ కుమార్,అన్నారెడ్డిపాళెం టిడిపినా యకులు బండా హరికిషోర్‌రెడ్డి,అన్నారెడ్డిపాళెం నీటి సంఘం ఉపాద్యాక్షులు పూసాల శ్రీదర్,మెట్టు విజయకృష్ణారెడ్డి,పొనకా హజరత్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## ముందురోజే పెన్షన్ ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే



**సంగం డిసెంబర్ 31 ప్రభాతవార్త** ముందురోజే ప్రజలకు వేకోజామునే పెన్షన్ ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని అన్నారెడ్డిపాళెం నీటి సంఘం అద్యక్షులు,సిద్దీపురం టిడిపినాయకులు సూరా శ్రీనివాసులరెడ్డి ప్రశంసించారు. మంగళవారం వేకోజామున ఆయన పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి తో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్‌గల నాయకుడని ప్రశంసించారు. నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆయన కాంక్షించారు.దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో ఆత్మకూరు నియోజకర్గం అన్ని విధాలా అభివృద్ది చెందుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట పలువురున్నారు.

## జూనియర్ బాలికల కబడ్డీ కోచింగ్



**కోవూరు, డిసెంబరు31ప్రభాతవార్త :** 50వ అంతర్ జిల్లాల జూనియర్స్ బాల బాలి కల కబడ్డీ పోటీలు జనవరి 3వ తేది నుంచి 5వతేది వరకు కర్నూల్‌లో నిర్వహించ నున్నారు. ఈ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి నెల్లూరు జిల్లా బాల బాలికల జట్టును ఇటీవల జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్య నిర్వాహకులు టి. లవకుమార్, కార్యదర్శి జె. విజయానందం , ఉపాధ్యక్షుడు పూండ్ల దేవిడ్ జాన్సన్ పర్యవేక్షణలో చేపట్టారు. ఎంపికైన ఈ జట్లకు స్థానిక పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో కోచ్ కొండలరావు పర్యవేక్షణలో క్రీడాకారులకు క్రీడా నైపుణ్యాలను అందిస్తున్నారు.










# బుచ్చిరెడ్డిపాళెంకి బైపాస్‌రోడ్డు!

### కావేటి పొలంలో వెళ్ళాలని రైతుల కోరిక

### ప్రభుత్వనికి కూడా ఖర్చు తగ్గుతుంది



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావాలంటే బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీకి బైపాస్‌రోడ్డు కీలకమని బుచ్చిరెడ్డిపాళెం ప్రజలు చెబుతున్నారు.గతంలో బుచ్చిరెడ్డిపాళెం బైపాస్ రోడ్డుకి సర్వే కూడా జరిగింది. అయితే ఆ సర్వేలో చిన్న మార్పులు చేసి గతంలో సర్వే జరిగిన దానికి సమీపంలో 3 వందల మీటర్ల దూరంలో కావేటి పొలంలో బైపాస్ రోడ్డు పోతే ఎంతో మంది రైతులకు మేలు జరుగుతుందని, అలాగే ప్రభుత్వానికి కూడా ఖర్చు తగ్గుతుందని పలువురు పెద్దలు చెబుతున్నారు. గతంలో టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ కి ఎదురుగా వున్న పొలాలలోనుండి సర్వే ప్రారంభించి జెండాదిబ్బ మీదుగా సబ్‌స్టేషన్ వరకు రోడ్డు సర్వే చేశారు. అయితే ఈ సర్వేలో బైపాస్ రోడ్డుని కావేటిపాళెం పొలాల గుండా తీసు కొని వెళితే ప్రభుత్వాని ,రైతులకు ఇద్దరికి మేలు జరుగుతుందని పలు వురు పెద్దలు చెబుతున్నారు .బైపాస్‌రోడ్డు వేస్తే సాల్మాన్‌పురం ,జెండా దిబ్బ,చెల్లాయపాళెం, తదితర గ్రామాలన్ని కూడా అబివృద్ధి చెందుతాయి.బుచ్చిరెడ్డిపాళెం పట్టణం కూడా ఊహాలకందని రీతిలో అభివృద్ధి చెందుతుంది. పలు కంపెనీలు,ఇంజనీరింగ్ కాలేజి వంటివి కూడా వచ్చే అవకాశం ఉంది. బైపాస్‌రోడ్డు విషయం కూటమి నాయకులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు చెప్పారు.
















## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపన పుట్టా దంపతులు



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పుట్టా సుబ్ర మణ్యం నాయుడు మాట్లాడుతు జొన్నవాడ లోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి ఆశీస్సులతో ప్రజలందరు 2025 సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని కాంక్షించారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో కోవూరు నియోజకర్గం అనూహ్యరీతిలో అభివృద్ధి చెందాలని ఆయన కాంక్షించారు.ఈ సందర్బంగా అభిమానులు ఆయనకు శాలు వాలు కప్పి పూల మాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో ఆనం నూతన సంవత్సర సంబరాలు



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం అంగన్‌వాడీ సెంటర్‌లో తెలుగు దేశం నాయకులు, గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి నూతన సంవత్సర సంబరాలు నిర్వహిం చారు.చిన్నారుల మద్య కేకును కట్ చేసి వారికి పంచిపెట్టారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు చిన్నారుల మద్య నూతన సంవత్సర సంబరాలు చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో ఆత్మకూరు నియోజకర్గం 2025లో మరింత అభివృద్ధి కావాలని ఆయనకాంక్షించారు.నాయకులకు,ప్రజలకు ఆయన ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు.అంగన్‌వాడీ టీచర్,ఆయా పాల్గోన్నారు.

## బుచ్చి ఏడిప కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఏడి సతీష్



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ట్రాన్స్‌కో ఏడిప కార్యాలయంలో ఏడి సతీష్ కేకు కట్‌చేశారు. ఈ సందర్బంగా ఉన్నతాధికారులకు, ఏఇలకు, ట్రాన్స్‌కో సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రస్తుతం సంతాప దినాలు కావడం వల్ల నూతన సంవత్సర సంబరాలు నామమాత్రంగా చేసినట్లు తెలిపారు. 2025లో అందరికి మంచి జరగాలని ఆయన కాంక్షించారు. కేకు కట్ చేసి అందరికి పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఇ మన్మదరావు, బుచ్చి టౌన్ ఏఇ మనోహర్,రూరల్ ఏఇ, అసిస్టెంట్ ఏఇలు ,సిబ్బంది పాల్గోన్నారు.

## సంగం వ్యవసాయ కార్యాలయాన్ని తనీఖి చేసి ..జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి



**సంగం డిసెంబర్ 31 ప్రభాతవార్త** సంగం వ్యవసాయశాఖ కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి ఆకస్మిక తనిఖి చేశారు. మండలంలో ఎరువుల పంపిణి కొరతపై వ్యవసాయాదికారి శ్రీహరితో జిల్లా అధికారి పలు విషయాలు ప్రశ్నించారు. అనంతరం ఆమె మాట్లాడుతు జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 84 వేల ఎకరాల్లో రైతులు వరినాట్లు వేసినట్లు తెలిపారు. ఇప్పటికి జిల్లాలో 57 వేల మెట్రిక్ తన్నుల ఎరువులు పంపిణి చేయడం జరిగిందని ఆమె తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతుల కోసం ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ నెంబర్ 8331057285 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఏదైనా ఇబ్బంది ఉంటే ఈ నెంబర్‌కి పోన్ చేయవచ్చునని ఆమె పేర్కున్నారు.

## భూగర్భ డ్రైనేజీ కార్మికులు రక్షణ ఉపకరణాలు తప్పనిసరిగా వినియోగించాలి

### అదనపు కమిషనర్ నందన్






**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 31,ప్రభాతవార్త:** విధుల నిర్వహణలో భూగర్భ డ్రైనేజీ కార్మికులు రక్షణ ఉపకరణాలను తప్పనిసరిగా వినియోగించాలని అదనపు కమిషనర్ నందన్ సూచించారు. కేంద్ర ప్రభుత్వ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మంత్రిత్వ శాఖ, నేషనల్ సఫాయి కర్మచారిస్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్లో భూగర్భ డ్రైనేజీ క్లీనింగ్ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికులకు శిక్షణా తరగతులను మంగళవారం నిర్వహించారు. శిక్షణలో పాల్గొన్న అదనపు కమిషనర్ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ పనులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ విధుల సందర్భంలో కార్మికులందరూ తప్పనిసరిగా రక్షణ ఉపకరణాలను ధరించాలని సూచించారు. కార్మికులకు రక్షణ కల్పించడమే ప్రధాన ప్రాధాన్యతగా భూగర్భ డ్రైనేజీ కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన రక్షణ ఉపకరణాలను అందించామని తెలిపారు. శిక్షణలో భాగంగా మానవ వ్యర్థాల పరిశుభ్రత (ఎమ్ ఎస్ ఎక్ట్) 2013 మరియు సురక్షిత, ఆరోగ్యకరమైన గటర్, సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే విధానాలకు సంబంధించిన నిబంధనలను వివరించారు. గటర్, సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే ముందు, శుభ్రపరిచేటప్పుడు తరువాత కార్మికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా చూపించారు. పీపీఈ కిట్ల (పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్), భద్రతా పరికరాలు,యంత్రాల ప్రాముఖ్యత, వినియోగం వంటి అంశాలపైశిక్షణ ఇచ్చారు. సుయ్ ద్వారా మలినాలను నిర్వహించే ప్రాజెక్టుల కోసం ఆర్థిక సహాయం, సఫాయి కరంచారీలకు, వారి కుటుంబ సభ్యులకు పునరావాస పథకాలను వివరించారుశిక్షణా కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వ ఆధారిత నమస్తే (నమస్తే) దక్ష్ (డాక్ష్) పథకాల ద్వారా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ శోభా రాణి, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ శ్రీనివాస్, సోషల్ వెల్ఫేర్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్,శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్‌నేషనల్ పోటీలకు వనిపెంట శ్రావణి





**కలిగిరి, డిసెంబరు 31ప్రభాతవార్త** కలిగిరి హైస్కూల్లో 10వ తరగతి చదు వుతున్న వనిపెంట శ్రావణి నేపాల్‌లో జరిగే జంప్ రోప్ పోటీలకు ఇంటర్ నేషనల్ స్థాయిలో పోటీలలో అర్హత సాదించినందకు మంగళవారం కలిగిరి హైస్కూల్లో శ్రావణికి ఘనంగా సన్మానకార్యక్రమం జరిగింది .కలిగిరికి చెందిన వనిపెంట చంద్ర మోహన్‌రెడ్డి కుమార్తె శ్రావణి. పదవ తరగతి చదివే ఈవి ధ్యార్దిని రోప్‌జంప్ ఆటల పోటీలల్లోచురుకుగా పాల్గొంటూ ప్రతి చోటా విజ యం సాదించింది. ఈక్రమంలో జిల్లా స్థాయిలో ప్రదమ బహుమతి సాదించింది.కర్నూలు,కడప,నంద్యాల, గుంటూరు జిల్లాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని గోల్డమెడల్ సాదించారు .మద్యప్రదేశ్, ఉజ్జయని, మహా రాష్ట్ర,షిరిడీలలో నేషనల్ స్థాయిలో జరిగిన రోప్‌జంప్‌పోటీలలో పాల్గొని నేష నల్ స్థాయిలో గోల్డ్‌మెడల్‌సాదించింది.ఇప్పుడు శ్రావణి నేపాల్లో జరిగే సౌత్ ఇంటర్నేషనల్ కు సెలక్ట్అవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఈ బాలికకు కలిగిరి జిల్లా పరిషత్ హైస్కూల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న నెల్లూరు జిల్లా జంప్‌రోప్ సెక్రటరీ మురళీ సన్మానించడమే కాకుండా నేపాల్ వెళ్లేందుకు అన్నిఏర్పాట్లు చేశారు. అదే విధంగా పాఠశాల హెచ్‌యం. భీమేశ్వరరావు,మిగిలిన ఉపాధ్యాయులు కూడా నేపాల్ వెళ్లేందుకు తగు ప్రోత్సాహాలు అందజేశారు.అలాగే పలువురు ఉపాధ్యా యులు, విధ్యార్దుల తల్లిదండ్రులు అబినందనలు తెలియ జేశారు.

## టిడిపి శాశ్వితసభ్యత్వం తీసుకున్న డాక్టర్ యన్ ప్రభాకర్‌నాయుడు



**కావలి, డిసెంబర్31 ప్రభాతవార్త** తెలుగుదేశంపార్టీ శాశ్విత సభ్యత్వానికి లక్షరూపాయలు చెల్లించి కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు గుర్తింపుకార్డును స్వీకరించారు. మంగళవారం ముసునూరులోని ఎమ్మెల్యే టిడిపి కార్యాలయానికి డాక్టర్ నాయుడు వెళ్లారు. లక్షరూపాయలు చెల్లించి టిడిపి శాశ్విత సభ్యత్వాన్ని ఎమ్మెల్యే దగుమాటి చేతులమీదుగా అందుకున్నారు. కావలి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ కంచుకోటగా ఉన్న సమయంలో కావలి మున్సిపల్ ఛైర్మన్‌గా డాక్టర్ యన్.ప్రభాకర్ నాయుడు ప్రత్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి అందరిని సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తారు. ఆనాడు అన్ని రాజకీయపార్టీలనేతలు ఒక్కసారిగా ఖంగుతినాల్సి వచ్చింది. డాక్టర్ నాయుడు ఖ్యాతి టిడిపి పార్టీలో ప్రత్యేకతను చాటిచెప్పినట్లయింది. అంతేకాకుండా మున్సిపల్ ఛైర్మన్ పాలనలో డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ఎన్నో సేవలుచేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. ఏనోట విన్నా డాక్టర్ నాయుడుమాటే ఆనాడు వినిపించింది. రాష్ట్ర డ్రైనేజిబోర్డు మెంబర్‌గా మూడు సంవత్సరాలపాటు బాధ్యతలు నిర్వహించి ఆ పదవికి వన్నెతెచ్చారు. తెలుగు దేశంపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శిగా నాలుగు సంవత్సరాలపాటు కొనసాగి టిడిపిపార్టీ అభ్యున్నతికి, కార్యకర్తల అభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారు. ఆయన పాలనలో కావలి పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. మున్సిపల్ ఛైర్మన్‌గా డాక్టర్ నాయుడు వందమందికి పైగా ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాలలో వెలుగును ప్రసాదించి ప్రశంశలు అందుకున్నారు. ప్రముఖ సర్జన్‌గా, మున్సిపల్ ఛైర్మన్‌గా ఆయన అన్ని రంగాలలో ఎంతగానో రాణించారు. అంతేకాకుండా టిడిపి జిల్లా బీసీ సెల్ అద్యక్షుడుగా రెండుసార్లు, పట్టణ అద్యక్షుడుగా అనేకసార్లు బాధ్యతలు నిర్వహించి ఆ పదవులకే వన్నెతెచ్చారు. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అద్యక్షులు దివంగతనేత నందమూరి తారకరామారావు, ప్రస్తుతముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,టిడిపిలోని అగ్రనేతలందరితో డాక్టర్ నాయుడు సుపరిచితులుగా అందరిమన్నలను పొందారు. డాక్టర్ నాయుడు టిడిపి జీవిత సభ్యత్వాన్ని పొందడంతో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ప్రత్యేకంగాఅభినందించారు.డాక్టర్ నాయుడుతో ఆత్మీయంగా,ఆప్యాయంగా ఎమ్మెల్యే ముచ్చటించారు. రెడ్డి సంక్షేమసంఘం అద్యక్షుడు, ప్రముఖ హోమియో వైద్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వింతా కృష్ణారెడ్డి, టిడిపి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పాల్గొన్నారు.

## విఆర్ హైస్కూల్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి

### -రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా విఆర్ ను అభివృద్ధి చేస్తాం

### -రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి



**నెల్లూరు,డిసెంబరు31 ప్రభాతవార్త-విద్య** విఆర్ హైస్కూల్‌కు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు తమ వంతు కృషిచేస్తామని రాష్ట్ర మున్సిపల్‌శాఖ మాత్యులు పొంగూరు నారాయణ పేరొ ్కన్నారు. మంగళవారం నగరంలోనిస్దానిక విఆర్ హైస్కూల్‌లను ఆయన అధికారులతో కలిసి సందరి ్శంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో పాఠశాల స్దాయి నుండి జూనియర్ కళాశాల స్దాయి వరకు కార్పొరేట్ స్దాయిలో విద్యను అందించేందుకు రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ అంగీకరించారన్నారు. వీటిల్లో సుమారు 2వేల మంది పేద విద్యార్దులకు విద్యతోపాటూ అన్నీ సౌకర్యాలు ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా విఆర్ హైస్కూల్‌ను రాష్ట్ర స్దాయిలో ఉత్తమ పాఠశాలగా అభివృద్ది చేసేందుకు పాటుపడతామన్నారు. తాను కూడా ఇదే పాఠశాలలో 6నుండి 10వ తరగతి వరకు చదువుకోవటం జరిగిందని గుర్తుచేశారు. 2025 విద్యాసంవత్సరం నుండే స్కూల్,జూనియర్ కళాశాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు విద్యాశాఖ, మున్సిపల్ శాఖలు సంయుక్తంగా ప్రణాళికలు సిద్దంచేయ్యాలని అదేశించారు. గతంలో తాను విఆర్ హైస్కూల్‌లో ప్రారంబించిన రెసిడెన్షియల్ పాఠశాలలో పేద వర్గాలకు చెందిన 300 మందికిపైగా విద్యార్దులు చదువుకుని ఉన్నత స్దితికి చేరుకున్నారని, వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ రెసిడెన్షియల్ కళాశాలను మూసివేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్ద కమిషనర్ సూర్యతేజ, తెలుగుదేశం నాయకులు అనూరాధ, విజేత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కె.వి.శేషయ్య ఉద్యోగ పదవీవిరమణ సన్మానసభ



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 31,ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్లో , మునిసిపాలిటీలలో 41 సంవత్సరాలు బర్త్ అండ్ డెత్ సబ్ రిజిస్టర్ గా , శానిటరీ ఇన్స్పెక్టర్‌గా, ఇంచార్జ్ శానిటరీసూపర్ వైజర్ గా పనిచేసిన కొండిశెట్టి వెంకట శేషయ్య 31/12/2024 (మంగళవారం) కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ హాల్ సాయంత్రం ఉద్యోగ పదవీవి రమణ సన్మానసభను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కమిషనర్ యం. సూర్యతేజ , అడిషనల్ కమిషనర్ నందన్ , డిప్యూటీ కమిషనర్ చెన్నుడు ,హెల్త్ ఆఫీసర్ చైతన్య , ఇంజినీరింగ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ నేను ఇతర రాష్ట్రలాలకు వెళ్లినప్పు శానిటేషన్ గొప్పతనం చూశానని చెప్పారు. అలాగే మన కార్పొరేషన్ శానిటేషన్ విభాగం ,ఉద్యోగులకు,సిబ్బందికి నా సహకారాలు అందిస్తామని తెలిపారు. అడిషనల్ కమిషనర్ నందన్ మాట్లాడుతూ ప్రజారోగ్యం విభాగం గొప్పతనం గురించి చెప్పారు.మనం ఆరోగ్యంగా ఉంటాలంటే ఆరోగ్యవిభాగం చాలా ముఖ్యం అని కొనియాడారు.చలి అయిన , ఎండ అయిన , వాన అయిన లెక్కచేయకుండా శానిటేషన్ ఉద్యోగులు, సిబ్బంది వల్లే మన ఆరోగ్యం బాగుందని చెప్పారు. శానిటేషన్ బాధ్యత నగరాన్ని శుభ్రపరచడం ఎంత ముఖ్యమో అందుకు శానిటేషన్ వర్కర్స్‌ల పని అంతా గొప్పదని వివరించారు.అనంతరం ఆయన సతీమణి వెంకట భారతి కుమారులు ,కొడళ్లు కొండిశెట్టి యేతీష్ కుమార్ హరిత.కొండిశెట్టి కమలాకర్ దీప్తి,సహచర ఉద్యోగులు ,బంధు మిత్రులు పాల్గొని ప్రసంగించారు.

